Registered No. HSE/49. [Price : Rs.2.00 Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 32] AMARAVATI, MONDAY, 25th SEPTEMBER 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th September, 2023.

## L.A. BILL No. 32 of 2023.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH MOTOR VEHICLES TAXATION ACT,1963.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy - fourth Year of the Republic of India, as follows:-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Act, 2023. Short title and commencement.

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

**2.** In the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963, in the Ninth Schedule, to the existing Note, the following proviso shall be added namely, - Amendment of Ninth Schedule. Act No. 5 of 1963.

> "Provided that in respect of 4 wheeled in-use Goods Carriages upto 3000 kgs in laden weight registered prior to 08-06-2018 belonging to the State of Andhra Pradesh, the existing quarterly tax shall continue to be paid."

## Statement of Objects and Reasons

The tax on Motor Vehicles is collected under the provisions of Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963. Taxes on Motor Vehicles is one of the significant sources of Revenue for the Government. The Taxes so collected against Motor Vehicles will help the Government in improving the Road infrastructure, Road Safety and safe and speedy passenger and goods transport.

The Government introduced lump-sum / life time tax for new and in-use vehicles in respect of auto-rickshaws with 4 in all and Goods vehicles up to 3000 Kgs in laden weight under Ninth Schedule vide Ordinance No. 3 of 18 dated 08-06-2018 which was made into Act No. 27 of 2018 dated 25-10-2018 w.e.f. 08-06-2018.

Later, Government issued notification vide G.O.Ms.No.16 Tr, R&B (TR.I) Dept., dated 06-02-2019 exempting the Motor Vehicles tax in respect of three wheeled contract carriages (passenger autorickshaws) with seating capacity of four, five, six and seven in all; three wheeled Goods Carriages (Light Goods Vehicles) up to GVW of 3000 kgs; Tractors and Tractor- Trailers used for agricultural purpose and also written off the cumulative arrears of the Motor Vehicles tax up to the date of the notification.

On issue of the above notification, all the 3 wheeled Goods carriages upto 3000 kgs laden weight are exempted from payment of Motor vehicles Tax and 4- wheeled Goods Carriages upto of 3000 kgs are still in the purview of payment of life tax and as per the note under Ninth Schedule all the old in-use 4- wheeled Goods Carriages upto of 3000 kgs belonging to the State of Andhra Pradesh shall pay lump-sum / life tax within 6 months from 08-06-2018 and until then the existing quarterly tax shall continue to be paid.

As the owners of in-use 4 wheeled Goods Vehicles up to 3000 Kgs in laden weight are requesting for continuation of Quarterly Tax due to financial problems, it is proposed for amendment of the provisions of APMV Taxation Act , 1963 (Act 27 of 2018 dated 25-10-2018) facilitating continuation of payment of Quarterly tax for these old vehicles (4 wheeled Goods Vehicles up to 3000 Kgs in laden weight) registered prior to 08-06-2018.

The Bill seeks to give effect to the above decisions.

**PINIPE VISWARUP**
**Minister for Transport.**

## FINANCIAL MEMORANDUM

**The Proposal include:**

i. Amendment of Ninth Schedule of Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963, (Act 5 of 1963) for continuation of payment of quarterly tax in respect of 4 wheeled in-use Goods Carriages upto 3000 kgs in laden weight, which were registered prior to 08-06-2018 belonging to the State of Andhra Pradesh.

ii. There will not be any expenditure on the Government due to this proposal.

iii. An amount of Rs. 79.00 crs shall be paid as lump sum tax and if Quarterly tax is continued an average of Rs. 40.87 Crs shall be paid every year.

PINIPE VISWARUP
**Minister for Transport.**

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY.**

The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2023 after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**PINIPE VISWARUP**
**Minister for Transport.**

**Dr. P.P.K. RAMACHARYULU,**
**Secretary General to State Legislature.**

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2023, సెప్టెంబర్ నెల, 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

**2023లోని 32వ శాసనసభ బిల్లు**

ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

తొమ్మిదవ అనుసూచికి సవరణ. 1963లోని 5వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963లోని తొమ్మిదవ అనుసూచిలో ప్రస్తుతమున్న నోట్‌కు బదులుగా ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"అయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు చెందిన 08-06-2018కి ముందు రిజిస్టరై ఉపయోగములో ఉండి 3000 కేజీల వరకు బరువును తీసుకుపోయే 4 చక్రాల సరుకు రవాణా వాహనము విషయములో, ప్రస్తుతమున్న త్రైమాసికముగా చెల్లించు పన్ను విధానం కొనసాగుతుంది."

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963లోని నిబంధనల క్రింద మోటారు వాహనముల పన్నును వసూలు చేయుట జరుగుతుంది. ప్రభుత్వానికి గల ప్రధాన ఆదాయ వనరులలో మోటారు వాహనాల పన్ను ఒకటి. ఆ విధంగా మోటారు వాహనాలపై వసూలు చేసిన పన్నులు, రహదారి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయుటలో, రహదారి భద్రత మరియు ప్రయాణీకులను, సరుకులను సురక్షితంగా మరియు వేగంగా రవాణా చేయుటలో ప్రభుత్వానికి సహాయపడతాయి.

ప్రభుత్వం, 08-06-2018వ తేదీగల నెం.3/18 అధ్యాదేశము ద్వారా తొమ్మిదవ అనుసూచి క్రింద, మొత్తంగా నలుగురితో ప్రయాణించే ఆటో రిక్షాలు మరియు 3000 కేజీల వరకు బరువును తీసుకుపోయే సరుకు రవాణా వాహనాల విషయంలో కొత్త మరియు ఉపయోగంలో ఉన్న వాహనాలకు ఏకమొత్తం/జీవితకాల పన్నును ప్రవేశపెట్టింది. ఇది 25-10-2018వ తేదీగల నెం.27/2018 చట్టముగా 08-06-2018 నుండి అమలులోనికి వచ్చింది.

తరువాత ప్రభుత్వం, మొత్తంగా నలుగురు, ఐదుగురు, ఆరుగురు మరియు ఏడుగురు కూర్చునే సామర్థ్యం (ప్రయాణీకుల ఆటో రిక్షాలు)తో మూడు చక్రాల కాంట్రాక్టు వాహనాలు జివిడబ్ల్యు 3000 కేజీల వరకు (తేలికపాటి సరుకు రవాణా వాహనాలు) మూడు చక్రాల సరుకు, రవాణా వాహనాలు, వ్యవసాయ ప్రయోజన నిమిత్తం ఉపయోగించే ట్రాక్టర్లు మరియు ట్రాక్టరు ట్రైలర్ల విషయంలో మోటారు వాహనాల పన్నును మినహాయిస్తూ 06-02-2019వ తేదీగల టిఆర్, ఆర్ & బి (టిఆర్-I) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.16 ద్వారా అధిసూచనను జారీచేసింది. మరియు సదరు అధిసూచన తేదీ వరకు గల మోటారు వాహనాల పన్ను సంచిత బకాయిలను కూడా రద్దు చేసింది.

పై అధిసూచనను జారీచేసిన తరువాత, మోటారు వాహనాల పన్ను చెల్లింపు నుండి 3000 కేజీల వరకు బరువును తీసుకుపోయే అన్ని 3 చక్రాల సరుకు రవాణా వాహనాలను మినహాయించడం జరిగింది మరియు 3000 కేజీల వరకు 4 చక్రాల సరుకు రవాణా వాహనాలు ఇంకా జీవితకాల పన్ను చెల్లింపు పరిధిలోనే ఉన్నాయి మరియు తొమ్మిదవ అనుసూచి క్రింద ఉన్న నోట్ ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు చెందిన 3000 కేజీల వరకు, ఉపయోగంలో ఉన్న అన్ని పాత 4 చక్రాల వాహనాలు 08-06-2018 నుండి 6 మాసములలోగా ఏక మొత్తంగా/ జీవిత కాల పన్నును చెల్లించాలి మరియు ప్రస్తుతము త్రైమాసికముగా చెల్లించు పన్ను విధానము అప్పటి వరకు కొనసాగుతుంది.

ఆర్థిక సమస్యల కారణంగా త్రైమాసిక పన్ను విధానమును కొనసాగించమని, ఉపయోగంలో ఉండి 3000 కేజీల వరకు బరువును తీసుకుపోయే 4 చక్రాల సరుకు రవాణా వాహన యజమానులు కోరుతున్నందున 08-06-2018కి ముందు రిజిస్టరు చేయబడిన ఈ పాత వాహనాలకు (3000 కేజీల వరకు బరువును తీసుకుపోయే 4 చక్రాల సరుకు రవాణా వాహనాలు) త్రైమాసిక పన్ను చెల్లింపును కొనసాగించుటకు వీలుకల్పిస్తూ ఏపిఎంవి పన్ను విధింపు చట్టము, 1963 (25-10-2018వ తేదీగల 27/2018 చట్టం)లోని నిబంధనలను సవరించాలని ప్రతిపాదించడమయింది.

పినిపే విశ్వరూప్,
రవాణా శాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

1. ప్రతిపాదనలో ఈ క్రిందివి చేరివున్నాయి.

i. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు చెందివుండి, 08-06-2018కి ముందుగా రిజిస్టరు చేయబడిన ఉపయోగంలో ఉండి, 3000 కేజీల వరకు బరువును తీసుకుపోయే 4 చక్రాల సరుకు రవాణా వాహనాల విషయంలో త్రైమాసిక పన్ను చెల్లింపును కొనసాగించుట కొరకు ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు చట్టము, 1963 (1963లోని 5వ చట్టము)లోని తొమ్మిదవ అనుసూచికి సవరణ.

ii. ఈ ప్రతిపాదన కారణంగా ప్రభుత్వంపై ఏ విధమైన వ్యయం ఉండదు.

iii. ఏక మొత్తం పన్నుగా రూ.79.00 కోట్ల మొత్తాన్ని చెల్లించాలి మరియు త్రైమాసిక పన్నును కొనసాగించినట్లైతే, సగటున రూ.40.87 కోట్లు ప్రతి సంవత్సరం చెల్లించాలి.

పినిపే విశ్వరూప్,
రవాణా శాఖ మంత్రి.

<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>

ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పినిపే విశ్వరూప్,
రవాణా శాఖ మంత్రి.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.